TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 191   గురువారం 06-03-2025   పేజీలు : 06   వేల : 05/-

# భూములు అమ్మితే కాని ప్రభుత్వాన్ని నడపలేని స్థితి తెలంగాణ సర్కార్

- కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు అప్పులు.. రాష్ట్ర భూముల తాకట్టు
- రూ. 30వేల కోట్ల విలువైన 400 ఎకరాల ప్రభుత్వ భూముల అమ్మకానికి సర్కారు పన్నాగం
- నాడు భూములు అమ్మొద్దని సుద్దులు, నేడు అమ్మకానికి టెండర్లు
- నిధుల సమీకరణ పేరుతో అడ్డికి పావుశేరుకు భూముల అమ్మకం



భూములు అమ్మితే కాని ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణను సిఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 30వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్ లోని విలువైన భూములను అడ్డికిపావుశేరు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులో తనఖా పెట్టిన భూములనే వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం అన్నారు. రంగారెడ్డి జిల్లా శేరి లింగపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న ఈ 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్, ఊసరవెల్లి కంటే వేగంగా మాట మార్చారని కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసీ కూల్చివేతల వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులు, పేదలను ఆదుకున్నామని కేటీఆర్ చెప్పారు. 70 లక్షల రైతులకు రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు, రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులు, 45 వేల చెరువుల పునరుద్ధరణ, 45 లక్షల మందికి ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్ కాలేజీలను ప్రారంభించామన్నారు కేటీఆర్. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేస్తోందని గతంలో అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నుంచి అప్పు చేయడాన్నే పరమావధిగా పెట్టుకున్నారని కేటీఆర్ విమర్శించారు. కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పైసలతో తెలంగాణ ప్రజలకు చేసిన ఒక్క మంచి పనినైనా చూపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ఎగ్గొట్టి, విద్యుత్ కోతలు విధించి, గురుకులాలను నిర్వీర్యం చేసి, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను పడావు పెట్టి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన రాహిత్యంతో శ్రీశైలం సొరంగాన్ని కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం రేవంత్ ది అని మండిపడ్డారు.లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు.ఒక్క పథకం అమలు చేసింది లేదన్నారు. గల్లీలో గాలిమాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ఢిల్లీకి మాత్రం ధనం మూటలు మోయడాన్నే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ గారి పాలనలో దేశానికే రోల్ మోడల్ గా నిలిచిన తెలంగాణ ప్రగతిని కేవలం 15నెలల కాలంలోనే తిరోగమనం బాట పట్టించిన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ అని కేటీఆర్ మండిపడ్డారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు వేసి..నేడు అందినకాడికి అప్పులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దగాకోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు

# మంత్రి కొండా సురేఖపై సోనియా గాంధీ ప్రశంసలు



42 ఏళ్ల తర్వాత ప్రత్యేక సురేఖ ప్రత్యేక చొరవతో కాళేశ్వరం ఆలయంలో మహా కుంభాభిషేకం మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు ధన్యవాదాలు.తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రశంసించారు. దక్షిణ కాశీగా పేరొందిన తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఆలయంలో 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక చొరవతో సురేఖ మహా కుంభాభిషేకం నిర్వహించడమే ఇందుకు కారణం. కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ రాశారు.ఈ సందర్భంగా తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు కొందా సురేఖకు లేఖ ద్వారా సోనియా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి స్థల విశిష్టతను, ప్రాశస్త్యాన్ని తెలియజేసినందుకు మంత్రిని అభినందించారు.కాగా, 1982లో తొలిసారి కాళేశ్వర, ముక్తీశ్వర ఆలయ జీర్ణోద్ధరణ జరిగిన సమయంలో ఇక్కడ మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ 42 ఏళ్ల తర్వాత ఫిబ్రవరి 7 నుంచి 10వ తేదీ వరకు మహా కుంభాభిషేకం వేడుకలను నిర్వహించారు.

# హస్తినలో విరిసిన తెలంగాణ సంస్కృతీ శోభ

రాష్ట్రపతి భవన్లో "వివిధతా కా అమృత్ మహోత్సవ్" ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్, ఉప ముఖ్య మంత్రి.బుధవారం నాడు భారత రాష్ట్రపతి "శ్రీమతి ద్రౌపది ముర్ము" ముఖ్య అతిథిగా రాష్ట్రపతి భవన్ లోని అమృత్ ఉద్యాన్ లో ఏర్పాటు చేసిన "వివిధతా కా అమృత్ ఉత్సవ్" ప్రారంభం కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు.ప్రధాన కార్యక్రమానికి ముందు గౌరవ రాష్ట్రపతి అన్ని రాష్ట్రాల స్టాళ్ళను సందర్శించారు.కాగా తెలంగాణ పెవిలియన్కు విచ్చేసిన రాష్ట్రపతిని గవర్నర్,ఉప ముఖ్యమంత్రి సాదరంగా ఆహ్వానించి తెలంగాణ చేనేత కళాకారుల పనితనాన్ని,చేతివృత్తుల ప్రాముఖ్యతను స్వయంగా వారికి వివరించారు. అగ్గి పెట్టెలో పట్టే విధంగా చేతితో చీర నేసిన సిరిసిల్ల నేతకారుల పనితీరును రాష్ట్రపతి ప్రముఖంగా ప్రశంసించి,నేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఉపముఖ్యమంత్రి స్టాళ్ళన్నింటినీ కలియతరిగి వాటి నిర్వాహకులతో ముచ్చటించారు.ప్రధాన కార్యక్రమం అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రదర్శించిన "గుస్సాడి" నృత్యం చూపరులను ఆకట్టుకుంటుంది.నేటి ఉత్సవ ప్రారంభ కార్యక్రమానికి అన్ని దక్షిణాది రాష్ట్రాల గవర్నర్లు,సంబంధిత మంత్రులు హాజరయ్యారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ చేపట్టిన "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్"లో భాగంగా గత సంవత్సరం నుండి భారత రాష్ట్రపతి కార్యాలయ ఆధ్వర్యంలో ఈ వివిధతకా అమృత్ ఉత్సవాలు జరుపుతున్నారు.భారతదేశంలోని సాంస్కృతిక, భాషా, మరియు సంప్రదాయ వైవిధ్యాన్ని పురస్కరించుకుంటూ "భిన్నత్వం లో ఏకత్వం" అనే స్ఫూర్తిని చాటి చెప్పటమే ఈ కార్యక్రమ లక్ష్యం. ఈ రోజు ప్రారంభమయ్యే ఉత్సవాలలో అన్ని దక్షిణ భారత భారత రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. అందరికీ ఉచితం గా ప్రవేశ సదుపాయం కల్పించారు . ఈ నెల 6వ తేదీ నుండి 9వతేదీ వరకు జరగనున్న ఈ ఉత్సవంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం సైతం పెవిలియన్ ఏర్పాటు చేసింది.ఈ పెవిలియన్ లో రాష్ట్రానికి చెందిన పద్మశ్రీ పురస్కార గ్రహీతలు గజం అంజయ్య,గజం గోవర్ధన్ లతో సహ 20మంది వివిధ ప్రాంతాల ప్రముఖ చేనేత కార్మికులు,20 మంది హస్తకళా నిపుణులచే స్టాళ్ళు ఏర్పాటు చేయబడ్డాయి. అంతే కాకుండా ముగ్గురు హస్తకళా నిపుణులు స్వయంగా ఆయా వస్తువుల తయారీ పద్ధతిని అతిథులకు చూపించనున్నారు.అదే విధంగా అతిథులకు నోరూరించే విధంగా తెలంగాణ రుచులతో కూడిన ఫుడ్ స్టాల్ను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా అతిథులను అలంరించడానికి రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ కళా రూపాలైన ఒగ్గు డోలు,పేరిణి, గుస్సాడీ ప్రదర్శనలు ఉంటాయి.

# జనాభా ప్రాతిపదికన ఎంపీ స్థానాల నిర్ణయం తీసుకుంటే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరగడం ఖాయం



జనాభా ప్రాతిపదికన లోక్ సభ స్థానాలను డీ - లిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని, కేవలం ఉత్తరాది రాష్ట్రాలు లాభ పడతాయని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.ప్రస్తుతం అమలులో ఉన్న ఎంపీ స్థానాల విధానాన్నే కొనసాగించాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపధికన లోక్ సభ స్థానాలను డీ లిమిటేషన్ చేస్తే జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు మాత్రమే లాభం జరుగుతుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల దక్షిణాది రాష్ట్రాలలో జనాభా సంఖ్య తక్కువగా ఉందని వినోద్ కుమార్ తెలిపారు.1971 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకుని లోక్ సభ స్థానాలను నిర్ణయించారని, ఇక ముందు కూడా ఇదే పద్ధతిని కొనసాగించాలని, అవసరం అయితే అందుకు రాజ్యాంగాన్ని సవరించాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ ఈరోజు అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాన్ని తప్పు బట్టారని, ఈ నిర్ణయాన్ని బీ ఆర్ ఎస్ పార్టీ స్వాగతిస్తోందని వినోద్ కుమార్ అన్నారు.ఉదాహరణకు తీసుకుంటే 1971 జనాభా లెక్కల ప్రకారం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం జనాభా 8.8 కోట్లు కాగా, తాజా జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకుంటే 24 కోట్లకు చేరుతుందని, ధీంతో యూపిలో ఎంపీ స్థానాలు అమాంతం భారీగా పెరుగుతాయని వినోద్ కుమార్ వివరించారు.రానున్న రోజుల్లో తమ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో కార్యాచరణను రూపొందిస్తామని వినోద్ కుమార్ ప్రకటించారు.

# కేదార్‌నాథ్‌లో రోప్‌వే నిర్మాణానికి కేంద్ర క్యాబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ మార్చి 5 :** ప్రముఖ శైవ క్షేత్రం కేదార్‌నాథ్‌కు వెళ్లే భక్తులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. కేదార్‌నాథ్‌లో రోప్‌వే నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో రూ.4,081 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టుకుప్ర గ్రీన్ సిగ్నల్ వచ్చింది. సోన ప్రయాగ్ నుంచి కేదార్‌నాథ్ వరకూ 12.9 కిలో మీటర్ల వరకూ సాగే ఈ రోప్‌వే పూర్తైతే.. 8-9 గంటల పాటు సాగే ట్రెక్కింగ్ ప్రయాణాన్ని.. కేవలం 36 నిమిషాల్లో పూర్తి చేస్తుంది.ప్రస్తుతం కేదార్‌నాథ్‌కి వెళ్లే భక్తులు గౌరీకుంఢ్ నుంచి కాలినడకన, గుర్రాలపై లేదా హెలికాప్టర్ ద్వారా కేదార్‌నాథ్ చేరుకోవాలి. కానీ, ఇప్పుడు రోప్ వే ఈ ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా వృద్ధులు, దివ్యాంగ యాత్రికులకు మరింత సమ్మిళిత అనుభవాన్ని అందిస్తుంది.

# భారత్ పై విధించిన ప్రతీకార సుంకాలు వచ్చే నెల నుంచి అమలు

**న్యూ ఢిల్లీ మార్చి 5:** సుంకాల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఇప్పటికే కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. పెంచిన సుంకాలు మార్చి 4 (అమెరికా కాలమానం ప్రకారం) నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక భారత్ పై విధించిన ప్రతీకార సుంకాలు వచ్చే నెల నుంచి అమలు కానున్నాయి.భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయనున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ట్రంప్ ప్రసంగించారు. ఈ సందర్భంగా పదవి చేపట్టిన తర్వాత తాను చేసిన పనులు, సాధించిన విజయాల గురించి వివరించారు. ఇదే మీటింగ్‌లో భారత్, చైనా సహా పలు దేశాలపై విధించిన ప్రతీకార సుంకాలు వచ్చే నెల 2 నుంచి అమలు చేస్తామని వెల్లడించారు.కొన్ని దేశాలు దశాబ్దాల పాటూ అమెరికాపై టారిఫ్‌లు విధుస్తున్నట్లు ట్రంప్ ఈ సందర్భంగా తెలిపారు. యూరోపియన్ యూనియన్, చైనా, బ్రెజిల్, భారత్ వంటి చాలా దేశాలు తమ నుంచి అధిక సుంకాలు వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ఇది చాలా అన్యాయమన్నారు. భారత్ తమపై 100 శాతం కంటే ఎక్కువ టారిఫ్‌లు వసూలు చేస్తున్నట్లు చెప్పారు. 'భారత్ మాపై 100 శాతం కంటే ఎక్కువ సుంకాలను వసూలు చేస్తోంది. మా ఉత్పత్తులపై చైనా సగటు సుంకం మనం వసూలు చేసే దానికంటే రెండింతలు ఎక్కువ. ఇక దక్షిణ కొరియా సగటు సుంకం నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది.

# ఉక్రెయిన్‌కు సైనిక సాయం నిలిపివేత



అమెరికా అధ్యక్షుడు డొనా ల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ ఇటీవల మీడియా ఎదుటే వాగ్వాదాని కి దిగడం యావత్ ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ఈ నేపథ్యంలో అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. రష్యాతో యుద్ధం సాగుతున్న పరిస్థితుల్లో ఉక్రెయిన్‌కు అందించే మిలిటరీ సాయాన్ని నిలిపివేసింది. అధ్యక్షుడు ట్రంప్ శాంతిస్థాపనపై దృష్టి సారించారు. మా భాగస్వాములు కూ డా ఆ లక్ష్యానికి కట్టుబ డి ఉండాల్సిన అవసరం ఉంది. మేము మా సాయాన్ని నిలిపివేస్తున్నాం. ఇది ఒక పరిష్కారాన్ని చూపిస్తోంది " అని వైట్‌హౌస్‌కు చెం దిన ఓ అధికారి వెల్లడించారు. అయితే ఇది తాత్కాలికమేన ని వెల్లడించారు. రష్యాతో శాంతి చర్చలకు కీవ్‌పై ఒత్తిడి తెచ్చేందుకే ఈ నిర్ణ యం తీసుకున్నట్టు తెలుస్తోంది. లండన్‌లో ఐరోపా దేశాధినేతల సమావేశం తరువాత జెలెన్‌స్కీ అగ్రరాజ్యంతో ఖనిజాల ఒప్పందానికి తాము సిద్ధమేనని ప్రకటించారు. ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయం నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయా న్ని ఉక్రెయిన్ ప్రభుత్వం తీవ్రంగా ఖం డించింది. అగ్రరాజ్యం తమకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలు క్రమం గా తమ దేశాన్ని రష్యాకు లొంగిపోయేలా చేయాలనే ఉద్దేశంతో చేస్తున్నట్టు ఉన్నాయని ఆ దేశ పార్లమెంటరీ విదేశీ వ్యవహారాల కమిటీ చీఫ్ మెరెజ్‌కో ఆరోపించారు.

# భారత్‌తో మా సంబంధాలు బలంగానే ఉన్నాయి



ఢాకా : భారత్‌బంగ్లా దేశ్ మధ్య సంబంధాలు క్షీణించాయనే వాదనలను ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కొట్టి పారేశారు. ఢాకా, ఢిల్లీల మధ్య సంబంధాలు బలంగానే ఉన్నాయన్నారు. బీబీసీ బంగ్లాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయంపై మాట్లాడారు. భారత్ బంగ్లాల మధ్య సంబంధాలు బలంగానే ఉన్నాయి. అయితే ఇటీవల కొన్ని విభేదాలు తలెత్తాయి. అవి వచ్చి పోయే మేఘాల్లాంటివి. తప్పుడు సమాచారం , దుష్ప్రచారాలే ఈ సంఘర్షణలకు కారణం. వీటిని తొలగించేందుకు , ఇరు దేశాల మధ్య సహకారాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మా అధికారులు నిరంతరం ఆ దేశంతో సంప్రదింపులు జరుపుతున్నారు." అని యూనస్ పేర్కొన్నారు.

# పాక్‌లో సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి



పెషావర్ : పాకిస్తాన్‌లో ఒక సైనిక స్థావరంపై ఇద్దరు ఆత్మాహుతి సభ్యులు చేసిన దాడిలో నలుగురు చిన్నారులుసహా తొమ్మిది మంది మరణించారు. మరో 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని బన్ను జిల్లాలోని ఉన్న సైనిక స్థావరంపై మంగళవారం సాయంత్రం రంజాన్ ఉపవాస దీక్షల విరమణ సమయంలో ఈ దాడి జరిగింది. సైనిక స్థావరం గోడను దాటుకుని లోపలకు రావడానికి ఆత్మాహుతి సభ్యులు ప్రయత్నించారు. సైన్యం బాంబర్లను అడ్డుకోవడానికి ప్రయత్నించింది. పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక భద్రతాధికారి ఈ దాడి గురించి మాట్లాడుతూ విశాలమైన సైనిక ప్రాంతం గోడ దగ్గర ఇద్దరు ఆత్మాహుతి బాంబర్లు తమను తాము పేల్చుకున్నారని, తరువాత మరికొంత మంది సభ్యులు స్థావరంలో ప్రవేశించడానికి ప్రయత్నించారని, వారందర్నీ హతమార్చామని చెప్పారు. ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు తాలిబన్లకు అనుబంధంగా ఉండే జైష్ అల్ ఫుర్సాన్ సంస్థ ప్రకటించింది. ఈ దాడిలో పదుల సంఖ్యలో పాకిస్తాన్ సైనికులు మరణించారని కూడా తెలిపింది. పాక్ అధికారులు ప్రాణనష్టంపై స్పందించ లేదు. బన్ను జిల్లా ఆసుపత్రి మాత్రం తొమ్మిది మంది మరణించినట్లు తెలిపింది. మృతుల్లో నలుగురు చిన్నారులని కూడా వెల్లడించింది. వీరంతా సైనిక స్థావరం సమీపంలో నివసించేవారని తెలిపింది. బాంబు పేలుడు కారణంగా సమీపంలో ఇళ్లు, ఇతర భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని స్థానికులు చెప్పారు. పైకప్పులు, గోడలు కూలిపోవడంతో అనేక మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు.

# మన్నార్ జలసంధిలో ఖనిజాల అన్వేషణను ఆపాలి



మన్నార్ జలసంధిలో ఖనిజాల అన్వేషణకు కేంద్రం జారీ చేసిన వేలం నోటిఫికేషన్ విషయంలో జోక్యం చేసుకోవలసిందిగా అభ్యర్థిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మంగళవారం ఒక లేఖ రాశారు. ఆ ప్లాన్ 'సాగరప్రాంత పర్యావరణ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది, లక్షలాది మంది మత్సకారుల జీవనోపాధిని దెబ్బ తీస్తుంది' అని స్టాలిన్ సూచిస్తూ అందులో ఉన్న ఇబ్బందులను ఉటంకించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించలేదని ఆయన తెలిపారు. 'ప్రధాని నరేంద్ర మోడీ ! మన్నార్ జలసంధి బయోస్ఫియర్ రిజర్వ్‌లో పెట్రోలియం, సహజ వాయువు అన్వేషణ కోసం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన వేలం నోటిఫికేషన్ వల్ల సాగరప్రాంత పర్యావరణ వ్యవస్థకు, లక్షలాది మంది జాలర్ల జీవనోపాధికి నష్టం వాటిల్లుతుంది' అని స్టాలిన్ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. 'తీవ్రమైన పర్యావరణ, సాంఘిక ఆర్థిక పర్యవసానాలు ఉన్నప్పటికీ ఈ నిర్ణయం తీసుకునే ముందు తమిళనాడు ప్రభుత్వాన్ని సంప్రదించలేదు. ఈ వేలం నోటిఫికేషన్ రద్దుకు మీరు వెంటనే జోక్యం చేసుకుని, సాగర వారసత్వ సంపదను, తీరప్రాంత సమాజాలను పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు.

# నావల్లే లాలూ రాజకీయాల్లో ఎదిగారు

పాట్నా : ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్‌పై బీహార్ సిఎం నీతీశ్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసెంబ్లీలో తన ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన అతనిపై సీఎం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో బీహార్‌లో అభివృద్ధి ఏమీ జరగలేదని, తన హయాంలోనే జరిగిందన్నారు. ఈ సందర్భంగా తన వల్లే లాలూ ప్రసాద్ యాదవ్ రాజకీయాల్లో ఎదిగారని, వ్యాఖ్యానించారు. " గతంలో బీహార్‌లో పరిస్థితి ఎలా ఉండేదో గుర్తుందా ? సాయంత్రం అయ్యిందంటే ఎవ్వరూ బయటకు వచ్చేవారు కాదు. నీవు చిన్నపిల్లాడివి. వెళ్లి ప్రజలను అడుగు. మీ నాన్న ఈ స్థాయిలో ఉన్నాడంటే అది నావల్లే. లాలూకు ఎందుకు అండగా నిలుస్తున్నారని మీ సొంత మనుషులే అడిగారు. అయినప్పటికీ మద్దతు ఇచ్చా." అని నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన తేజస్వియాదవ్, రాష్ట్రంలో అభివృద్ధి గురించి మాట్లాడారు. ఆదాయం లేనప్పటికీ బడ్జెట్ పెరుగుతూ పోతుండటంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బడ్జెట్‌ను అబద్ధాల పుట్ట అని ఆరోపించారు. తన తండ్రి లాలూ ప్రసాద్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వంలో మాత్రం అన్నీ తప్పుడు లెక్కలేనని, విమర్శించారు. ముఖ్యమంత్రి నీతీశ్ అసెంబ్లీలో ప్రసంగిస్తున్న సమయంలో తేజస్వీ అడ్డుకునే ప్రయత్నం చేయగా, తేజస్వీపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# సెర్బియా పార్లమెంట్‌లో గందరగోళం




సభలో పొగ బాంబులు విసరడంతో మంగళవారం సెర్బియా పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. ఈ సందర్భంగా ముగ్గురు పార్లమెంట్ సభ్యులు గాయపడగా, వారిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. విశ్వ విద్యాలయ విద్యకు నిధుల పెంపునకు ఉద్దేశించిన చట్టంపై ఓటింగ్ జరగాల్సి వుంది. ఈ సమావేశమే చట్ట విరుద్ధమైనదని వాదిస్తూ ప్రతిపక్ష పార్టీలు, ముందుగా ప్రధాని మిలోస్ వుసెవిక్ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. సమావేశం ప్రారంభమైన గంట తర్వాత పార్లమెంట్‌లో గందరగోళం నెలకొంది. సెర్బియా ఎదుగుతోంది, పాలన క్షీణిస్తోంది అని రాసి వున్న బ్యానర్‌ను చేబూని, ఈలలు ఊదుతూ ప్రతిపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. దీంతో ఎంపీల మధ్య తొలుత ఘర్షణ మొదలైంది. ఆ వెంటనే పొగ బాంబులు విసురుకున్నారని బయటకు వచ్చిన వీడియోలను బట్టి తెలుస్తోంది. గుడ్లు, నీళ్ళ సీసాలను కూడా ఒకరిపై ఒకరు విసురుకున్నారు. ఈ అల్లర్లలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారని అధికారులు తెలిపారు. ప్రతిపక్షం తీవ్రవాదుల్లా వ్యవహరిస్తోందని పార్లమెంట్ స్పీకర్ అనా బ్రనబిక్ విమర్శించారు. ఈ సంఘటనతో దేశంలో రాజకీయ సంక్షోభం ఎంతలా నెలకొందో స్పష్టమవుతోంది. నెలల తరబడి కొనసాగుతున్న అవినీతి వ్యతిరేక నిరసనలతో ప్రభుత్వం అట్టుడికిపోతోంది. ఆందోళనలు ఉధృతం కావడంతో ప్రధాని వుసెవిక్ తన పదవికి జనవరిలో రాజీనామా చేశారు. పార్లమెంట్ ఇంకా దాన్ని ఆమోదించాల్సి వుంది.

# రష్యాకు లొంగిపోయేలా చేయడానికే

# మిలిటరీ సాయం నిలిపివేత

ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయం నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని ఉక్రెయిన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అగ్రరాజ్యం తమకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలు క్రమంగా తమ దేశాన్ని రష్యాకు లొంగిపోయేలా చేయాలనే ఉద్దేశంతో చేస్తున్నట్టు ఉన్నాయని ఆ దేశ పార్లమెంటరీ విదేశీ వ్యవహారాల కమిటీ చీఫ్ మెరెజ్‌కో ఆరోపించారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ , ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మధ్య వాగ్వాదం నెలకొన్న నేపథ్యంలో కీవ్‌పై ఒత్తిడి తీసుకురావడానికే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారని యూరోపియన్ దేశాలు ఆరోపించాయి. అగ్రరాజ్యం సాయం లేకుండా కీవ్ రష్యాతో పోరాటం చేయగలదా ? అని ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రకటన వెలువడిన అనంతరం ఐరోపా దేశాల నేతలు అత్యవసర చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. జర్మనీ తదుపరి ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఫ్రెడరిక్ మెర్జ్ అమెరికా ప్రకటనను వ్యతిరేకించారు. ట్రంప్ నిర్ణయం ఉక్రెయిన్ రక్షణ ప్రయత్నాలను మరింత బలపరిచే ఉద్దేశ పూర్వక చర్చగా ఉందని అన్నారు. ఈ నిర్ణయం వల్ల ఉక్రెయిన్‌కు ఇప్పటికే అందుబాటులో ఉన్న వందల మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలపై ప్రభావం పడనుందని ది న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది.

# టారిఫ్‌లతోనే ప్రతిఘటనప్రపంచ మార్కెట్లు అతలాకుతలం



అమెరికా అసంబద్ధ వాణిజ్య సుంకాలపై చైనా ప్రతిఘటన చర్యలు ప్రకటించింది. అదే బాటలో కెనడా, మెక్సికో దేశాలు ట్రంప్ విధానాలపై ఢ అంటే ఢ అన్నట్లు దీటుగా బదులిచ్చాయి. కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై తమ ప్లాన్ ప్రకారమే మంగళవారం నుంచే సుంకాలను అమలు చేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. కెనడా, మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని సోమవారం వైట్‌హౌస్‌లో ట్రంప్ తెలిపారు. చైనా దిగుమతులపై ప్రస్తుతమున్న 10 శాతం సుంకాలను 20 శాతానికి చేర్చుతున్నామన్నారు. అమెరికాకు దీటుగా చైనా ప్రతీకార చర్యలను ప్రారంభించింది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై ఈ నెల 10 నుంచి అదనంగా 10-15 శాతం సుంకాలను విధించనున్నట్లు చైనా ఆర్థిక శాఖ వెల్లడించింది. చికెన్, గోదుమలు, మొక్కజొన్న, పత్తి సహా అన్నింటిపై సుంకాలు పెంచుతున్నట్లు స్పష్టం చేసింది. దీంతో ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధానికి తెరలేపినట్లయ్యింది. వాషింగ్టన్ నుంచి ఎదురయ్యే వాణిజ్య సుంకాల బెదిరింపును ఎదుర్కోవడానికి తమ వద్ద ప్లాన్ బి, సి, డి ఉన్నాయని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ పేర్కొన్నారు.

# మహారాష్ట్ర శాసనసభను కుదిపేసిన

# ఎస్పీ ఎంఎల్‌ఏ అజ్మీ వ్యాఖ్యలు



ముంబై : మొఘల్ చక్రవర్తి ఔరంగజేబును అవమానిస్తూ ఎస్పీ ఎంఎల్‌ఏ అబు అసిం అజ్మీ చేసిన వ్యాఖ్యలు మంగళవారం మహారాష్ట్ర శాసన సభ ఉభయ సభలను కుదిపేశాయి. అధికారంలో ఉన్న మహాయుతి సభ్యులు ఆయనను సస్పెండ్ చేయాలని, ఆయనపై రాజద్రోహం అభియోగం మోపాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఉభయ సభలు వాయిదా పడ్డాయి. ఎన్సీపి మంత్రి ధనంజయ్ ముండే రాజీనామాపై ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి.. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్లాన్ చేసిన రోజున ఈ పరిణామం చోటుచేసుకుంది. ఉభయ సభల కార్యకలాపాలు ప్రారంభం కాగానే, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అజ్మీపై చర్య తీసుకోవాలని కోరతూ మహాయుతి సభ్యులు నినాదాలు చేశారు. అజ్మీ మరాఠ రాజు ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ను హింసించి దారుణంగా చంపిన ఔరంగజేబు వారసుడని వారు దుయ్యబట్టారు. ఉపముఖ్యమంత్రి, శివసేన అధినేత ఏక్‌నాథ్ షిండే శాసన మండలి, శాసనసభలో అజ్మీపై దాడికి నాయకత్వం వహించారు. శాసన మండలిలో మాజీ ముఖ్యమంత్రి అయిన ఏక్‌నాథ్ షిండే 'అజ్మీ ఇదివరలో కూడా మరాఠ రాజు ఛత్రపతి శివాజీ మహారాజ్‌పై అభ్యంతరకర ప్రకటనలు చేశారు. అబు అజ్మీ కావాలనే శివాజీ కుమారుడు ఛత్రపతి శంభాజీని కూడా కించపరిచారు. శంభాజీ మహారాజ్ ధైర్యం, ఔరంగజేబు క్రూరత్వం ప్రజల రోమాలు నిక్కబొడిచేలా(గూస్‌బంప్స్) చేస్తాయి' అని షిండే వివరించారు. 'ఔరంగజేబు శంభాజీ మహారాజ్‌ను అమానవీయ పద్ధతిలో చిత్రహింసలు పెట్టాడు. ఔరంగజేబు మంచి పరిపాలనదక్షుడని, మందిరాలు నిర్మించాడని, కానీ కాశీ విశ్వేశ్వర మందిరాన్ని ధ్వంసం చేశాడని అజ్మీ పేర్కొన్నారు' అని షిండే అన్నారు. 'ఔరంగజేబు కేవలం హిందువులనే కాదు, ఇతర మతస్థులను కూడా హింసించాడు. ఔరంగజేబు గెలిచినా ఓడిపోయినవాడి కిందే లెక్క. కాగా శంభాజీ తన ధైర్య సాహసాలతో ప్రాణ త్యాగం చేసినా గెలిచినట్లే లెక్క. ఔరంగజేబు ఓ దయ్యం. ఔరంగజేబును కీర్తించడాన్ని ఎవరూ సహించరు.అజ్మీ ఓ ద్రోహి. అతడికి మహారాష్ట్ర అసెంబ్లీలో కూర్చునే అర్హత లేదు.

